# అంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం




పరిగి: అక్షరాభ్యాసం చేయిస్తున్న ప్రాజెక్టు అధికారి మెహరునిసా బేగం, కులకచర్ల: కామునిపల్లి అంగన్ వాడి కేంద్రంలో ..

పరిగి, జూన్ 16: పిల్లలను అంగన్‌వాడీలలో చేర్పించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మెహరునిసా బేగం పేర్కొన్నారు. సోమవారం పరిగి పట్టణంలోని బోయవాడ, హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మెహరునిసా బేగం మాట్లాడుతూ చిన్నారులను తప్పనిసరిగా అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు చక్కటి విద్య అందిస్తామన్నారు. ఆటపాటలతో కూడిన విద్యతో ఉంటుందన్నారు. చిన్నారులకు ఈసారి నుంచి ఎగ్ బిర్యానీ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నిర్మల, అంగన్ వాడీ టీచర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** మండల పరిధిలోని కామునిపల్లి అంగన్ వాడి కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమం అంగన్‌వాడి టీచర్ పండరీ బాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించేవి అంగన్ వాడి కేంద్రాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్ యాదమ్మ, ఉపాధ్యాయులు లలిత, రజిత, కవిత పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అంగన్ వాడి సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కులకచర్ల :బాలికల ఉన్నత పాఠశాలలోని అంగన్‌వాడీలో

## ఒకే రోజు 31 మంది విద్యార్థులు అడ్మిషన్



కొడంగల్, జూన్ 16: కుదురుమళ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు నిరంజన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సోమవారం 31 మంది విద్యార్థులు కుదురుమల్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రవేశం పొందడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాయప్ప పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆత్మీయ పలకరింపుతో స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఉచిత యూనిఫార్మ్స్, బుక్స్ ఇప్పటికే ఇవ్వడం జరిగిందని మిగిలిన విద్యార్థులు పాఠశాలలో చేరాలని కోరారు. ఉపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ మా పాఠశాలలో గత సంవత్సరం టిఎల్ ఎంఎల్ మేళా, పాఠశాల వార్షికోత్సవం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల నడుం బిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయప్ప పంచాయతీ కార్యదర్శి రాధా మేడం మాజీ ఎంపీటీసీ సభ్యులు జనార్దన్ గౌడ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ సాధ్యం కాదు



దోమ, జూన్ 16: మండల పరిధి లోని శివారెడ్డిపల్లి రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. రైతు వేదికకు నూతనంగా వచ్చిన ఎల్ఈడి టీవీని ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, అగ్రికల్చర్ ఏడీ లక్ష్మి కుమార్ పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు మాల విజయ్‌కుమార్ రెడ్డి సీనియర్ నాయకుడు రాఘవేందర్ రెడ్డి, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ యాదయ్య గౌడ్ శివారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో గ్యామ్య నాయక్, ఏఈఓ లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## అర్హతగల రైతులందరికీ రుణమాఫీ చేయాలి



పరిగి, జూన్ 16: అర్హత గల రైతులందరికీ రూ.2లక్షలు రుణమాఫీ పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర కిసాన్ సంఘం అధ్యక్షుడు అందె విజయకుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో ఇప్పటికీ 40శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. రుణాలు అందక ఎన్‌పీఏ కింద బ్యాంకులలో వారికి రుణాలు స్తంభించాయన్నారు. అధిక వడ్డీ చెల్లించి రుణాలు రెన్యువల్ చేయించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందువల్ల అందరికీ రుణమాఫీ పూర్తి చేయాలన్నారు. 10 ఎకరాల లోపు రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

## తరగతిగదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లు వాడవద్దు




విద్యార్థుల ప్రతిభను తెలుసుకుంటున్న ఎంఈవో వెంకట్

దోమ, జూన్ 16 : ఉపాధ్యాయులు తరగతి గదిలో సెల్‌ఫోన్లు వాడరాదని మండల విద్యాధికారి వెంకట్ తెలిపారు. మండల పరిధిలోని కిస్టాపూర్ ప్రైమరీ పాఠశాలను మండల సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ యూనిఫామ్ తదితర సౌకర్యాలను సమకూర్చామన్నారు. ఎఫ్ఎల్ఎం బేస్ లైన్ ట్రస్ట్ ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో కిష్టాపూర్ కాం ప్లెక్స్ హెచ్ఎం లాల్యానాయక్ పాఠశాల హెచ్ఎం అనంతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బొంరాస్ పేట,జూన్ 16 : దుద్యాల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామ పంచాయతీ పాఠశాలలో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ శంకుస్థాపన చేశాడు. . కడా మంజూరు చేసిన నిధులతో పాఠశాల చుట్టూ రూ.10 లక్షలతో కాంపౌండ్ గోడ, రూ.5 లక్షలతో వంటగది నిర్మించుటకు మొత్తం 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వాటి నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ఏఈ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాష్ ,దుద్యాల్ మండలం ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రవినాయక్, ఈర్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల మొగులయ్య పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కోర్టు మాజీ కోశాధికారి నారాయణ కిడ్నాప్ రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టించింది. ఈనెల 7న వనస్థలిపురం ప్రాంతం నుంచి కొందరు దుండగులు సదరు న్యాయవాదిని అపహరించి, అతి దారుణంగా హింసించిన ఘటనపై రాష్ట్ర న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని నిరసిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిశోర్, ప్రధాన కార్యదర్శి రమణగౌడ్ నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. –నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జూన్ 16 :

## పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ సాధ్యం కాదు



పంచాయతీ ట్రాక్టర్ల తాళంచేతులు ఎంపీడీవో కు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పరిగి, జూన్ 16: గ్రామపంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ తమ నుంచి కాదంటూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ట్రాక్టర్ల తాళంచేతులను పరిగి ఎంపీడీవో కరీంకు అందజేశారు. 2024 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు గ్రామంలో వివిధ పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో చిరుద్యోగులమైన తాము భరించి పనులు చేయించామని, ట్రాక్టర్ల నిర్వహణ చేపట్టామని వారు ఎంపీడీవోకు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఖర్చులు భరించడం తమ వల్ల కావడం లేదని పేర్కొంటూ ట్రాక్టర్ల తాళంచేతులు ఎంపీడీవోకు అందజేసి ఆర్థిక పరమైన విధులు బహిష్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ స్వాతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నవాబుపేట, జూన్ 16: మండల పరిధిలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఏఐసీసీ జాతీయ కార్యదర్శి, ఇన్‌చార్జి విశ్వనాథం, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్స్ ధారా సింగ్ నాయక్, రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా పరిశీలకులు గుత్తా అమిత్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్‌చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పామెన భీమ్ భరత్ హాజర్ అయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథం మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంమీదన్ ప్రధాన ఉద్దేశాన్ని కార్యకర్తలకు వివరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసి డెంట్ సామ వెంకట్ రెడ్డి, నాయకులు ఎగ్బాల్ మహ్మద్ రఫీ, ఉపేందర్ రెడ్డి ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 928 కేసులు

సిటీబ్యూరో, జూన్ 16(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 7వ తేదీ నుంచి 13 వరకు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 928 కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇందులో 21 నుంచి 30 ఏళ్ల గ్రూపు వారే 42శాతం ఉన్నట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కేసులో 805 టూ వీలర్స్, 44 త్రీ వీలర్స్, 79 ఫోర్ వీలర్స్ ఉన్నట్లుగా వారు తెలియజేశారు. ఈసారి తనిఖీల్లో మహిళలు కానీ మైనర్లు కానీ పట్టుబడలేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

తాండూర్ రూరల్, జూన్ 16 : కులం పేరు తో దూషించిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తాండూర్ డివిజన్ సీపీఎం నాయకులు శ్రీనివాస్ డిమాండ్ చేశా రు. తాండూర్ మండలం చెనిగేష్ పూర్ గ్రామం లో ఎరుకల కులం వారిని కులం పేరుతో దూషించిన రమేష్ గౌడ్ తో పాటు మిగతా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయా లని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేయ కుంటే ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## మద్యం మత్తులో .. కారు నడిపిస్తూ

### మరో కారును ఢీకొన్న ఘటనలో నలుగురి అరెస్ట్

బంజారాహిల్స్,జూన్ 16: మద్యం మత్తులో కారు నడిపిస్తూ యాక్సిడెంట్ చేసిన ఘటనలో నలుగురు యువకులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నం 10లోని స్పైసీ ఎవెన్యూ రెస్టారెంట్‌లో పార్సల్ తీసుకునేందుకు వెళ్లిన కార్తికేయ అనే యువకుడు ఆదివారం రాత్రి పదిన్నర ప్రాంతంలో తన కారును యూటర్న్ తీసుకుంటున్నాడు. అదే సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని జోరా పబ్‌లో పీకలదాకా మద్యం తాగిన రఘు అనే యువకుడు తన స్నేహితులు చరణ్, సాయి కృష్ణతో పాటు మరో యువకుడితో కలిసి కారులో వేగంగా వచ్చి కార్తికేయ కారును ఢీకొట్టారు. ఈ ఘటనలో కార్తికేయ కారు ధ్వంసమైంది.బాధితుడి ఫిర్యాదుతో ఘటనా పోలీసులు కారు నడిపిస్తున్న రఘుకు బ్రీత్ అనలైజర్ పరీక్ష చేయగా మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలింది. ఈ మేరకు రఘుతో పాటు కారులో ఉన్న మిగిలిన ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు



పోలీసుల అదుపులో నిందితుడు

సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ): కారులో డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని ఆబ్కారీ ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. కాప్రా ప్రాంతానికి చెందిన యోగేశ్ ఆర్‌కే పురానికి చెందిన అశ్విన్ నుంచి అనే వ్యక్తి వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నాడు. సోమవారం కాప్రా, పద్మశాలి టౌన్‌షిప్ ప్రాంతంలో కారులో తిరుగుతూ డ్రగ్స్ విక్రయిస్తున్నాడు.

సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ ఎస్ఐ బాల్‌రాజు తన సిబ్బందితో కలిసి నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 3.20గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌తో పాటు 12.34కిలోల ఓజి కుష్ మత్తుపదార్థంతో పాటు కారు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేసిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

యూసఫ్‌గూడ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్న రాజేశ్‌నాయక్‌ను ఆబ్కారీ ఎస్టీఎఫ్ ఎస్సై జ్యోతి తన సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 550 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇదే కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడు మోద్ సునీల్‌పై కేసు నమోదు చేసి గాలిస్తున్నారు.

పటాన్‌చెరువు ప్రాంతంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్టీఎఫ్ బృందం అరెస్టు చేసింది. నిందితుల వద్ద నుంచి 1.15కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే....పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన చీటుకుల సాయి కిరణ్ , మహేశ్ స్థానికంగా గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ పోలీసులు నిందితుల నివాసాలపై దాడులు జరిపి, వారిని అరెస్టు చేశారు.

## పౌష్టికాహారంతో టీబీ నియంత్రణ



టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను అందజేస్తున్న డాక్టర్ కిరణ్ కుమార్

కులకచర్ల, జూన్ 16: పౌష్టికాహారంతో టీబీని నియంత్రించ వచ్చని డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ బారిన పడిన బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా నయం చేయవచ్చన్నారు. ఐదు మంది టీబీ పేషెంట్లకు హెల్త్ అసిస్టెంట్ హకీంపేట్ శ్రీనివాసరావు న్యూట్రిషన్ కిట్లను అందించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ స్వరూపారాణి, హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి, టీబి హెల్త్ విజిటర్ రాజు నాయక్, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, సుజాత, శిరాజ్, మెడికల్ స్టాఫ్ తుదితులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలు చేయాలి



ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎరన్‌పల్లి శ్రీనివాస్, తదితరులు

కొడంగల్,జూన్ 16: విద్యా హక్కు చట్టం 2009 జీవో నెంబర్ 46 అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశాడు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడ్డ పేద, బలహీన వర్గాలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచితంగా సీట్లు కేటాయించి విద్యా హక్కు చట్టం ప్రకారం ఫీజులు వసూలు చేయాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని, ఈ విద్యా సంవత్సరంలో విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ, పాఠ్యపుస్తకాలు,అడ్మిషన్ ఫీజులు అంటూ వ్యాపారం చేస్తున్న పాఠశాలలను వెంటనే తనిఖీ చేసి ఫీజులను నియంత్రించాలి తెలిపారు. అవసరమైతే అటువంటి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి పాఠ్య,సహ పాఠ్య కార్యక్రమాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో కల్పించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, చదువు కొందాం!అనే మాట కాకుం డా చదువుకుందాం! అనే నినాదాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లా విద్యార్థి ఓంకార్, డిగ్రీ కళాశాల విద్యార్థులు సికిందర్,భాను పాల్గొన్నారు.



దోమ, జూన్ 16 :మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న హాస్పిటల్ కాలనీలోని తాగునీటికి వినియోగించే టుహెచ్‌పీ మోటార్ పంప్ సెట్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి దొంగలించారు. ఈ విషయమై సోమవారం పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కంప్లైంట్ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఉన్న మోటార్ పంపుసెట్ సోమవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో పంచాయతీ సిబ్బంది వెళ్లి చూడగా కనిపించకుండా పోయిందని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

## భూభారతితో సమస్యలు పరిష్కారం



కులకచర్ల: రైతులతో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ పద్మావతి

బొంరాస్ పేట,జూన్ 16 : మండల పరిధిలోని దుచ్చెర్ల గ్రామంలో తహసీల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.. మంగళవారం సాలిండాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. దీనిని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెవెన్యూ సిబ్బంది అందరూ రెవెన్యూ సదస్సులో అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శిరీషా పాల్గొన్నారు.

**కులకచర్ల:** భూభారతి కార్యక్రమం ద్వారా రెవిన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని కులకచర్ల తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొంరెడ్డి పల్లె గ్రామం లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల నుంచి దరఖాస్తులుల స్వీకరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.

**PUBLIC NOTICE**

My client Smt. Somireddy Subhashini, W/o. Somireddy Jagan Mohan Reddy, entered into an Agreement of Sale with Sri Pantham Venkataiah, S/o. Veeraiah, for purchase of Ac. 0-27 Gts. in Sy.No. 63/ఈ6/1 (63/ఈ6), situated at Mokila Village, Shankarpally Mandal, Ranga Reddy Dist., bounded by: North: Subashi's Iris, South: Land of Somireddy Subhashini, East: Neighbour's Land, West: Road (Songs of Earth) and he acquired title from Sri Manikonda Veera Reddy, via Regd. Sale Deed Doc. No. 1845/1995, Dt: 31-07-1995, SRO Chevella.

Any person having claims or objections must submit supporting documents to the undersigned within 15 days of publication either personally or through their counsel, failing which the sale will proceed and no claims will be entertained thereafter.

**Sd/- K.SANTOSH KUMAR,**
**Advocate**
H.No. 3-11-4, Gokhale Nagar,
Ramanthapur,
Hyderabad-500 013,
**Ph: 8332839999.**
Date: 16-06-2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962